

రూ.కోట్లలో కొల్లగొట్టారు..
ఏడు సంవత్సరాల పాటు వేలాది మందితో కంపెనీలో పెట్టుబడులు పెట్టించుకుని, ఆ తరువాత మూసివేశారు. - 10లో



ప్రాణాలు పోయినా భూములివ్వం
తమ ప్రాణాలు పోయినా భూములివ్వమని రీజినల్ రింగ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులు స్పష్టం చేశారు. - 11లో



అభివృద్ధికి కృషి చేస్తా
మోత్కూరు మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే సామేల్ పేర్కొన్నారు. - 11లో

న్యూస్‌రీల్

అండర్-19 క్రీడా పోటీలకు ఏర్పాట్లు చేయండి

భువనగిరి : నవంబర్‌లో జరిగే 68వ ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి అండర్-19 క్రీడా పోటీలకు ఏర్పాట్లు చేయాలని డీఐఈఓ రమణి సూచించారు. శుక్రవారం భువనగిరిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. క్రీడా పోటీల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని కోరారు. అనంతరం క్రీడా పోటీల నిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ చైర్మన్‌గా అదనపు కలెక్టర్ గంగాధర్, అధ్యక్షురాలిగా సీహెచ్ రమణి, ఉపాధ్యక్షులుగా డి.పాపిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రసాద్, కన్వీనర్‌గా కే.ధనుంజనేయులు, సభ్యులుగా డి.రేణుక, ఐలయ్య, మహేందర్, శోభారాణి, శృతి నియమితులయ్యారు.

ఆయిల్‌పామ్‌తో అధిక లాభాలు


రైతు శ్రీనివాస్‌రెడ్డి సాగుచేసిన ఆయిల్‌పామ్ తోటను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారి

ఆత్మకూరు(ఎం) : ఆయిల్‌పామ్ సాగు చేయడం వల్ల అధిక లాభాలు ఉంటాయని జిల్లా ఉద్యాన అధికారిణి సుభాషిణి పేర్కొన్నారు. ఆత్మకూర్(ఎం) మండలంలోని కూరెళ్లలో రైతు మందడి శ్రీనువాస్‌రెడ్డి సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఒకసారి ఆయిల్‌పామ్ మొక్కలు నాటితే నాలుగేళ్ల నుంచి దిగుబడి మొదలై 30 ఏళ్ల వరకు ఆదాయం వస్తుందన్నారు. ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీలు కల్పిస్తుందన్నారు. ఆసక్తి కలిగిన రైతులు ఉద్యానశాఖ అధికారులను సంప్రదించాలని కోరారు. ఆమె వెంట హార్టికల్చర్ అధికారి కె.స్రవంతి, ఫీల్డ్ ఆఫీసర్లు శివప్రసాద్, వినయ్ తదితరులు ఉన్నారు.

పనులు చేయకుండానే నిధులు కాజేశారు

గుండాల : గ్రామంలో అభివృద్ధి పనులు చేయకుండానే పంచాయతీ నిధులను దుర్వినియోగం చేశారంటూ గుండాల గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన గ్రామ సభలో నిధుల విషయంపై చర్చించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన నిధుల్లో 95 వేల రూపాయలు ఎటువంటి పనులు చేపట్టకుండానే మల్టీపర్పస్ వర్కర్స్ ఖాతాలో జమచేసిందన్నారు. తరువాత ఆ నిధులను పంచాయతీ కార్యదర్శి తీసుకున్నట్లు ఆరోపించారు. కార్యదర్శి నుంచి నిధులను రికవరీ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపరింటెండెంట్ డప్పు మల్లయ్య, ఇన్‌చార్జి ఈఓపీఆర్డీ ధనుంజయ్, మాజీ వార్డు సభ్యుడు అన్నెపర్తి భిక్షం, గ్రామస్తులు టి.అయిలయ్య, యాదగిరి, వెంకన్న, నర్సింహ,ఎం.రమేష్, శ్రీను, ఎన్.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ తనిఖీ

ఆత్మకూరు(ఎం) : ఆత్మకూర్ మండలంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాన్ని శుక్రవారం జెడ్పీ సీఈఓ శోభారాణి సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మోనూ ప్రకారం భోజనం అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కేజీబీవీ ప్రత్యేకాధికారి పద్మకు సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు.

నేత్రపర్వంగా ఊంజల్ సేవోత్సవం


పూజలు నిర్వహిస్తున్న అర్చకుడు

యాదగిరిగుట్ట : యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఈ సందర్భంగా అమ్మవారిని పట్టువస్త్రాలు, బంగారు ఆభరణాలు, ముత్యాలతో అలంకరించి ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. అనంతరం అద్దాల మండపంలో అమ్మవారిని అధిష్ఠింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన నాదస్వరం వినిపించారు. ఇక ప్రధానాలయంలో సుప్రభాత సేవ, అభిషేకం, అర్చన, సుదర్శన హోమం, గజవాహన సేవ, నిత్యకల్యాణం, జోడు సేవోత్సవం తదితర పూజలు నిర్వహించారు.



ఉత్సాహంగా.. ఉల్లాసంగా

భువనగిరి : హైదరాబాద్‌లోని అరోరా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 130 మంది విద్యార్థులు శుక్రవారం భువనగిరి ఖిలాను సందర్శించారు. కోటపై కట్టడాలు, రాజప్రసాదాలు, ఫిరంగులను తిలకించి సెల్ఫీలు దిగారు. కోట చరిత్రను గైడ్ వినోద్ ద్వారా తెలుసుకున్నారు. వారి వెంట ప్రొఫెసర్ శివరాజన్ ఉన్నారు.

భువనగిరి ఖిలాను సందర్శించిన విద్యార్థులు

ఆశపడితే మోసపోతారు!

భూదాన్‌పోచంపల్లికి చెందిన చేనేత కార్మికుడు కటకం వెంకటేశం వాట్సప్‌కు కేవైసీ చేయించుకోవాలని కెనెరా బ్యాంకు పేరుతో వారం రోజుల క్రితం లింకు వచ్చింది. అతనికి తెలియక లింక్ ఓపెన్ చేయడంతో బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.లక్షా 20వేలు డ్రా అయ్యాయి. బ్యాంకు అధికారులను సంప్రదించగా ఖాతాలో డబ్బులు లేవని చెప్పడంతో అవాక్కయ్యాడు. వెంటనే టోల్ ఫ్రీ నంబర్‌కు 1930 ఫిర్యాదు చేయగా.. వారి సూచన మేరకు శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఇటీవల ప్రభుత్వం త్రిఫ్టు ఫండ్ పథకం డబ్బులు రూ.1.20 లక్షలు తన ఖాతాలో జమ చేసిందని, తనకు తెలియక లింక్ ఓపెన్ చేశానని బాధితుడు రోధించాడు.



చౌటుప్పల్‌కు చెందిన ఇంటర్ విద్యార్థి తన తల్లి ఆండ్రాయిడ్ ఫోన్ తీసుకుని ఆన్‌లైన్ గేమ్ ఆడాడు. అదే సమయంలో వాట్సప్‌కు లింక్ రావడంతో ఓపెన్ చేశాడు. బ్యాంకు ఖాతా నుంచి రూ.1.10 లక్షలు కట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. మెసేజ్‌ను తల్లి గుర్తించి కుమారుడిని ప్రశ్నించగా ఆన్‌లైన్ గేమ్ ఆడుతుండగా లింక్ రావడంతో ఓపెన్ చేసినట్లు చెప్పాడు.

పెరిగిపోతున్న ఆన్‌లైన్ మోసాలు

- ఈజీ మనీ, బహుమతులు, క్రెడిట్ కార్డుల పేరుతో ఉచ్చులోకి..
- వాట్సప్ నంబర్లకు మెసేజ్‌లు, లింకులు పంపుతున్న సైబర్ నేరగాళ్లు
- క్లిక్ చేయగానే ఖాళీ అవుతున్న ఖాతాలు
- పోలీసులను ఆశ్రయిస్తున్న బాధితులు
- బాధితుల్లో అధికంగా చదువుకున్న యువతే..

భువనగిరి పట్టణానికి చెందిన ఓ మహిళ వాట్సాప్ నంబర్‌కు లింక్ వచ్చింది. సదరు మహిళ లింక్ ఓపెన్ చేసింది. మూడు నాలుగు రోజుల తరువాత బ్యాంకుకు వెళ్లి డబ్బులు డ్రా చేయాలని ప్రయత్నించగా బ్యాలెన్స్ లేదని చెప్పారు. లింక్ ఓపెన్ చేసి తాను మోసపోయానని మహిళ గ్రహించింది.

కొంత డిపాజిట్ చేయాలంటూ, బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నామని.. సైబర్ నేరగాళ్లు ఖాతాదారుల వాట్సప్‌కు లింకులు పంపుతున్నారు. తమ వివరాలు బయటపడకుండా పెద్ద మొత్తంలో డబ్బు దోచుకుంటున్నారు.

సాక్షి, యాదాద్రి : క్షణాల్లో లక్షల రూపాయలు సంపాదించవచ్చన్న ఆశతో చాలామంది సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుతున్నారు. వారు చెప్పినట్లు చేసి నిండా మునుగుతున్నారు. తరువాత మోసపోయామని తెలుసుకుని పోలీసులను ఆశ్రయిస్తున్నారు. బాధితుల్లో అధికంగా చదువుకున్న యువతే ఉంటున్నారు. ఇలాంటి ఘటనలు ఇటీవల వరుసగా వెలుగుచూస్తున్నాయి.సైబర్ నేరాలపై పోలీసు శాఖ అవగాహన కల్పిస్తున్నా ఆశకు పోయి మోసపోతున్నారు.

టెక్నాలజీ ఆధారంగా..

సాంకేతికతను ఆధారంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతున్నారు. కేవలం నిరక్షరాస్యులే కాదు.. విద్యావంతులు సైతం ఈ మోసాలకు బలవుతున్నారు. ప్రధానంగా ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్, క్రెడిట్ కార్డుకు రూ.లక్షల్లో లిమిట్ ఇస్తామని, బహుమతి వచ్చిందని అందుకు

చిల్లర ఎరేసి.. రూ.లక్షలు దోచేసి

సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు పంథా మారుస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. రూపాయి పెట్టుబడి పెడితే వేలు వస్తాయని ఆశచూపి ఉచ్చులోకి దించుతున్నారు. ఇలా బాధితులు ముందుగా ఆన్‌లైన్ ద్వారా జమ చేసిన మొత్తానికి తిరిగి వెంటనే రెట్టింపు డబ్బు చెల్లిస్తున్నారు. ఒక్క నిమిషంలోనే రెట్టింపు డబ్బు రావడంతో ఆశకు పోయి బాధితులు మరో టాస్కు చేస్తానంటూ వెంటపడుతున్నారు. ఈసారి అధికంగా పంపుతున్నారు. ఇలా రూ.20 వేలు దాటగానే రూ.లక్ష, ఆపైన పెట్టుబడి పెట్టిస్తున్నారు. సకాలంలో డబ్బు పంపకపోవతే ఖాతా క్లోజ్ చేస్తారు. దీంతో మోసపోయిన విషయం తెలుస్తోంది. ఈ తరహాలోనే ఇటీవల ఓ యువతి రూ.4 లక్షల పోగొట్టుకుంది.

చదువుతోనే ఉన్నత స్థాయికి


విద్యార్థులకు బూట్లు పంపిణీ చేస్తున్న కలెక్టర్ హనుమంతు కె.జెండగే

- కలెక్టర్ హనుమంతు కె.జెండగే

భువనగిరి : విద్యతోనే విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగవచ్చని కలెక్టర్ హనుమంతు కె.జెండగే పేర్కొన్నారు. నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణంలోని తాతానగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్కూల్ షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి వ్యక్తికి విద్యార్థి దశ కీలకమన్నారు. విద్యార్థి దశలో కష్టపడితేనే భవిష్యత్‌లో ఉన్నత స్థానంలో ఉంటారని సూచించారు. ఉపాధ్యాయులు సూచించిన మార్గంలో నడవాలని, ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటిని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా విద్య ప్రమాణాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధ్యాయులు కూడా సులువైన పద్ధతుల్లో బోధన చేయాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, కె.ధనుంజనేయులు, కౌన్సిలర్ లక్ష్మి, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు లోకియా నాయక్, యూత్ అధ్యక్షుడు కరుణ్, ఏపీడీ రమణ, నవభారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు అవినాష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బోధనతోనే ఉత్తమ ఫలితాలు

- అదనపు కలెక్టర్ గంగాధర్


పాఠశాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

మోటకొండూరు : విద్యార్థులకు నాణ్యమైన బోధన చేసినప్పుడే ఉత్తమ ఫలితాలు రాబట్టగలుగుతామని ఉపాధ్యాయులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ సూచించారు. శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలోని బీసీ రెసిడెన్షియల్ పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు అందజేస్తున్న భోజనం, మెనూ, విద్యాబోధన తదితర విషయాలను ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థుల చదువుతీరును ఆరా తీశారు. వంటగదిని తనిఖీ చేశారు. ప్రభుత్వం అందజేసిన పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కిచెన్‌తో, భోజనశాలతో పాటు పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు. తాగునీటి విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పాఠశాలలో మంచివాతావరణం కల్పించడంతో పాటు నాణ్యమైన విద్యనందించి పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. చదువులో వెను కబడిన విద్యార్థులను గుర్తించి సంబంధిత సబ్జెక్ట్‌లో రాణించేలా శ్రద్ధ చూపాలన్నారు. గత విద్యా సంవత్సరం మెరుగైన ఉత్తీర్ణత సాధించినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అధికారి యాదయ్య, ప్రిన్సిపాల్ జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మడుగు కాదు.. రోడ్డే


భూదాన్‌పోచంపల్లి నుంచి నారాయణగిరి వెళ్లే మార్గంలో రైస్‌మిల్లు వద్ద నడి రోడ్డుపై ఏర్పడిన గుంత వల్ల వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాలు కురిసినప్పుడలా గుంత నిండా నీరు నిలిచి మడుగును తలపిస్తోంది. రోజుల తరబడి నీరు నిలుస్తుండడంతో రాత్రివేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని, తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.
–భూదాన్‌పోచంపల్లి

వామ్మో.. హోటల్ ఫుడ్!

నాణ్యతకు తిలోదకాలు.. బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలోనూ అదే తీరు

- గడువుదాటిన సరుకులు, మరిగిన నూనెలు వినియోగం
- వినియోగదారులను ఆకర్షించేందుకు కృత్రిమ రంగుల వాడకం
- పోలీసులు, ఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీల్లో వెలుగులోకి
- పలువురిపై కేసులు నమోదు


భువనగిరిలోని ఓ హోటల్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు (ఫైల్)

భువనగిరి టౌన్ : హోటల్, బేకరీ, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ వెళ్లి ఏదైనా తినాలని అనుకుంటున్నారా.. అయితే ఒక్కసారి ఆలోచించాల్సిందే! ఫుడ్ తయారీ కోసం వినియోగించే పదార్థాల్లో నాణ్యత లేకపోవటం, గడువు దాటినవి, పురుగులు పట్టినవి, కల్తీ మసాలాలు, మళ్లీమళ్లీ కాచి వాడుతున్న నూనెలు, శుభ్రత పాటించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. అంతేకాదు.. వినియోగదారులను ఆకర్షించేందుకు ఆహారపదార్థాల్లో సింథటిక్ రంగులు సైతం వినియోగిస్తున్నట్లు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీల్లో గుర్తించారు.

జిల్లాలోని పలు హోటళ్లు, బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం సాగిస్తున్నాయి. నాణ్యతలేని ఆహార పదార్థాలు విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. ముఖ్యంగా బేకరీల్లో విక్రయించే ఎగ్‌పఫ్, కరీపఫ్, తదితర పదార్థాలు పాచిపోయినా పడేయకుండా వేడి చేసి విక్రయిస్తున్నారు. ఇక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. మళీమళ్లీ కాచిన నూనెను నూడిల్స్, ఫ్రైడ్ రైస్, మంచూరియా తయారీకి వినియోగిస్తున్నారు. అంతేకాకుండా వినియోగదారులను ఆకర్షించేందుకు సహజ రంగులకు బదులుగా సింథటిక్ రంగులను వాడుతున్నారు. బిర్యానీ సెంటర్లు, హోటళ్లలోనూ అదే దుస్థితి నెలకొంది. నాణ్యతలేని కూరగాయలు, దినుసులు, కాలం చెల్లిన మసాలాలు, ఇతర సరుకులు వినియోగిస్తున్నారు. ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో చదువుకోవడానికి రోజూ వేలాది మంది విద్యార్థులు వచ్చిపోతుంటారు. దూరప్రాంతాల విద్యార్థులు హాస్టళ్లలో ఉంటూ, గదులు అద్దెకు తీసుకుని ఉంటున్నారు. వీరిలో ఎక్కువగా హోటళ్లు, మెస్‌లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలకు వెళ్తుంటారు. పోలీసులు, ఫుడ్‌సేఫ్టీ అధికారులు జరిపిన దాడుల్లో నాణ్యత లేమి, గడువుతీరినవి, సింథటిక్ రంగులు కలిపిన ఆహారపదార్థాలు వెలుగుచూడడం ఆందోళన కలిగిస్తోంది.

కృత్రిమ కలర్లతో ప్రమాదం

వినియోగదారులను ఆకర్షించేందుకు బేకరీలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో ఆహారపదార్థాలకు కృత్రిమ రంగులు కలపడం ఇటీవల కాలంలో అధికమైంది. స్వీట్లు, కేకులు, వేపుళ్లు, మసాలాలతో పాటు మరికొన్ని బేకరీ ఐటమ్స్‌లో కృత్రిమ రంగులను ఎక్కువగా కలుపుతున్నారు. ఇవి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ప్రధానంగా చిన్న పిల్లల పెరుగుదలపై ప్రభావం చూపుతుంది. ఆకలి మందగిస్తుంది. దురద, దద్దుర్లు, వాపు వచ్చే అవకాశం ఉంది. జీర్ణకోశ వ్యాధులు సంభవిస్తాయి.

–డాక్టర్ మహ్మద్ ఓవైసీ, గుండె, బీపీ, షుగర్ వైద్య నిపుణుడు

దాడులు విస్తృతం చేస్తాం

బేకరీలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో దాడులు విస్తృతం చేస్తాం. ఇప్పటికే పలు చోట్ల నిర్వహించిన తనిఖీల్లో నాణ్యతలేని ఆహారపదార్థాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నాం. యజమానులపై కేసులు నమోదు చేశాం. ప్రజలు బయట్ ఫుడ్ తీసుకోకపోవడం ఉత్తమం.

–స్వాతి, ఫుడ్ సేఫ్టీ జిల్లా అధికారి

తనిఖీల్లో గుర్తించినవి..

- యాదగిరిగుట్టలోని ఓ ఇంట్లో చకోడీలు, మిక్చర్, రసగుల్లలు తదితర తినుబండారాలు తయారు చేసి షాపులు, బేకరీలు, ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తుంటారు. వినియోగదారులను ఆకర్షించేలా రంగు అధికంగా వచ్చేలా ఆహారపదార్థాల్లో సింథటిక్ కలర్స్ వినియోగిస్తున్నారు. పోలీసులు గుర్తించి నిర్వాహకులపై కేసు నమోదు చేశారు.
- వలిగొండలోని సంజయ్ బెంగళూరు బేకరీలో గడువు ముగిసిన, సింథటిక్ రంగులు కలిపి విక్రయిస్తున్నారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. బేకరీ యజమానిపై కేసు నమోదు చేశారు.
- భువనగిరి పట్టణంలోని రూప బేకరీలో రెండు దఫాలుగా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. నాణ్యతలేని తినుబండారాలు బయటపడడంతో యజమానిపై కేసు పెట్టారు.
- భువనగిరిలోని మారుతీ బేకరీ యజమానిపై నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో కేసు నమోదైంది.
- భువనగిరిలోని ఓ హోటల్‌లో బిర్యానీలో జెర్రి రావడంతో వినియోగదారుల ఫిర్యాదు మేరకు ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆహారపదార్థాల్లో నాణ్యత లేకపోవడంతో కేసు నమోదు చేశారు.
- హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు సంబంధించి వెలుగులోకి రాని ఘటనలు ఉన్నాయి.

నిర్వాసితులకు ఇచ్చేందుకు నిధుల్లేవా?

- సీపీఎం జిల్లా కార్యదర్శి జహంగీర్


మహాసభలో మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

భువనగిరి రూరల్ : బస్వాపురం రిజర్వాయర్ ముంపు గ్రామాల నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం చెల్లించడంతో పాటు పునరావాసం కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. భువనగిరి మండంలోని వడపర్తిలో శుక్రవారం నిర్వహించిన మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి ఐదుళ్ల గడుస్తున్నా నిర్వాసితులకు నేటికీ పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించలేదన్నారు. ప్రాజెక్టులో బీఎన్ తిమ్మాపురం, లప్పానాయక్‌తండా, చోక్లాతండా ముంపునకు గురవుతున్నాయని, తక్షణం రూ.500 కోట్లు కేటాయిస్తే పరిహారం చెల్లించడంతో పాటు పునరావాసం కల్పించి, ఇళ్ల నిర్మాణం పూర్తిచేయవచ్చన్నారు. కాంట్రాక్టర్‌కు సైతం బిల్లులు చెల్లించకపోవడంతో రిజర్వాయర్ పనుల్లో జాప్యం జరుగుతుందన్నారు. ప్రభుత్వం నిధులు ఎప్పుడు విడుదల చేస్తుందో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పీఎన్‌ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు పాల్గొన్నారు.

ఉద్యోగ సంఘాల జేఏసీ కార్యవర్గం ఎన్నిక

- చైర్మన్‌గా మందడి ఉపేందర్‌రెడ్డి

భువనగిరిటౌన్ : ఉద్యోగ సంఘాల జేఏసీ జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం భువనగిరిలోని వివేరా హోటల్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. 40 సంఘాలకు చెందిన ప్రతినిధులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా మందడి ఉపేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ధరణికోట భగత్, అదనపు ప్రధాన కార్యదర్శిగా కుంట్ల అమరేందర్‌రెడ్డి, కో చైర్మన్‌గా ముక్కెర్ల యాదయ్య, చీకూరి జగన్, బాణాల రాంరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, డిప్యూటీ జనరల్ సెక్రటరీలుగా ఎండీ ఖదీర్, జి.శశికాంత్. పి.శ్రీకాంత్, అజీజ్ అలీఖాన్, వైస్ చైర్మన్లుగా కల్లూరి రమేష్, నాయిని లక్ష్మీనరసింహారెడ్డి, కేతావత్ రవీందర్‌నాయక్, కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి, పి.రవికుమార్, వై.శ్రీనివాస్‌రెడ్డి, పి.శ్రీనివాస్ నియమితులయ్యారు. కార్యదర్శులుగా జి.అంబికా, ఎండీ జానీ, వెంకటరమణ, సురేష్, సిలివేరు మహేష్, కె.రమేష్‌బాబు, ఫైనాన్స్ సెక్రటరీగా కె.కుమార్, ఆఫీస్ సెక్రటరీలుగా సీహెచ్ లక్ష్మి, గడ్డం బాలస్వామి, అనిల్, ప్రచార సెక్రటరీగా శైలజ మహిళా ప్రతినిధిగా డి.కవిత ఎన్నికయ్యారు.

డీఏ బకాయిలు చెల్లించాలి

ఉద్యోగులకు పెండింగ్ బకాయిలను తక్షణమే చెల్లించాలని జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ నూతన చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి భగత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన కార్యవర్గం ఎన్నిక అనంతరం వారు మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని, తమ హక్కులకు భంగం కలిగిస్తే ఉపేక్షించబోమన్నారు. నూతన కార్యవర్గం ఉద్యోగులకు అందుబాటులో ఉంటుందన్నారు. సమావేశంలో టీజీఓ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ఉద్యోగ సంఘాల జేఏసీ నూతన కార్యవర్గ సభ్యులు, చిత్రంలో చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి

క్లుప్తంగా

బాలసదన్‌కు బాలిక తరలింపు

నాంపల్లి: మండలంలోని గట్టుమల్లేపల్లి గ్రామంలో ఓ బాలికను ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రం లోని గుంటూరు జిల్లాకు చెందిన ఓ కుటుం బానికి సుమారు రూ.12లక్షలకు విక్రయిం చిన విషయం విదితమే. దీంతో తండ్రి సైదిరెడ్డి బాలికను బెంగతో మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయంపై సాక్షి దినపత్రికలో 'కుమార్తెను విక్రయం చారని తండ్రి ఆత్మహత్య' అనే శీర్షిక వార్త ప్రచురించింది. స్పందించిన చైల్డ్‌వెల్ఫేర్‌, ఐసీడీఎస్‌ అధికారులు శుక్రవారం బాలికను స్థానిక పోలీసుల సహకారంతో చేరదీశారు. సంబంధిత అధికారులతో గ్రామంలోని బాలిక ఇంటికి వెళ్లి పూర్తి వివరాలు సేకరిం చారు. చైల్డ్‌వెల్ఫేర్‌ అధికారులు రాము, స్వాతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌ విజయల క్ష్మి బాలికను బాల సదన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ శోభన్‌బాబు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

కోదాడరూరల్‌: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను సీఈఐఆర్‌(సెంట్రల్‌ ఎక్విప్‌మెంట్‌ ఐడెం టిటీ రిజిస్టర్‌) సాయంతో పోలీసులు రిక వరీ చేసి బాధితులకు అందజేశారు. కోదాడ పట్టణ పరిధిలో తమ మొబైల్‌ ఫోన్లను పోగొట్టుకున్న పలువురు పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదుచేశారు. ఈమేరకు ఫిర్యా దులు స్వీకరించి సీఈఐఆర్‌ సాయంతో 16 సెల్‌ఫోన్లను రికవరీ చేసి శుక్రవారం బాధి తులకు అందించినట్లు కోదాడ డీఎస్పీ శ్రీధ ర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రాము, సిబ్బంది ఉన్నారు.

- సాఫ్ట్‌వేర్‌ టూల్స్‌ను తయారు చేసే కంపెనీ పేరిట కార్యాలయాలు
- వేల్లో పెట్టుబడులు పెట్టించుకున్న నిర్వాహకులు
- ఆరోపణలు రావడంతో కార్యాలయాల మూసివేత
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5వేల మంది వరకు బాధితులు

రూ.కోట్లు కొల్లగొట్టారు.. ముఖం చాటేశారు!

కోదాడ: 'దుబాయ్‌లో ప్రధాన కార్యాలయం.. హైదరాబాద్‌లో మూడు ఫ్లోర్లలో కార్యాలయం.. వాట్సాప్‌, ఫేస్‌బుక్‌కు దీటుగా తయారు చేస్తున్న సాఫ్ట్‌వేర్‌ టూల్స్‌ త్వరలో మార్కెట్‌లోకి వస్తాయి.. అవి మార్కెట్‌లోకి వస్తే మీ‌గాతవన్నీ పటిపోతాయి.. ఇందులో రూ.93వేలు పెట్టుబడి పెడితే తరువాత లక్షల్లో సంపాదించవచ్చు.' ఇలా ఓ కంపెనీ నిర్వా హకులు మాయమాటలు చెప్పారు. ఈ క్రమంలో 2017లో కోదాడలోని టీఎన్‌జీఓ కార్యాలయంలో మూడు గదులను అద్దెకు తీసుకొని కార్యాలయాన్ని తెరిచారు. గతంలో కోదాడ పబ్లిక్‌ క్లబ్‌ ఆడిటో రియంలో భారీ సభను కూడా ఏర్పాటు చేశారు. ఏడు సంవత్సరాల పాటు కంపెనీలో పెట్టుబడులు పెట్టించుకుని, అనంతరం మూసివేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈ కంపెనీకి సంబంధించిన కార్యా లయాలు మూసివేసినట్లు తెలిసింది.



వేల మంది బాధితులు..

ఏడు సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ దం దాలో పెట్టుబడులు పెట్టిన వారికి నేటి వరకు నయా పైసా ఆదాయం రాలేదు. ఉమ్మడి జిల్లాలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ నాయకు లు ఏజెంట్లుగా మారి వందల మంది నిరుద్యోగు లను ఇందులో చేర్పించినట్లు సమాచారం. ఇందు లో సుమారు 4వేల నుంచి 5వేల మంది వరకు ఉన్నారు. సాఫ్ట్‌వేర్‌ టూల్స్‌ను తయారు చేస్తు న్నామని చెప్పిన ఈ కంపెనీ ప్రతినిధులు ప్రతి సభ్యుడి నుంచి రూ. 9 వేలు కట్టించుకున్నారు. ఇలా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా దాదాపుగా రూ.50వేల కోట్లు పెట్టుబడులు పెట్టినట్లు తెలిసింది. కంపెనీలో పాండర్స్‌గా ఉంటారని చెప్పి ఎక్కువ మందిని చేర్పించిన వారికి ప్రత్యేకమైన ర్యాంక్‌ ఇస్తామని చెప్పడంతో కొందరు లక్షల రూపాయలను పెట్టుబడి గా పెట్టినట్లు సమాచారం. ఇందులో చేరిన వారికి సంవత్సరాల తరబడి రాబడి రాకపోవడంతో కార్యా లయం వద్దకు వచ్చి గొడవలు చేసే అవకాశం ఉం దని ఈ కార్యాలయాలు ఎత్తివేశారు. ప్రస్తుతం హైద రాబాద్‌లో ఉన్న కార్యాలయం కూడా నామమాత్రం గా నిర్వహిస్తున్నారని, తమ డబ్బులు తిరిగి చెల్లిం చాలని లేని పక్షంలో త్వరలోనే దీనిపై జిల్లా పోలీసు లకు ఫిర్యాదు చేస్తామని కొందరు బాధితులు తెలిపారు. అయితే ఇప్పటికే దీనికి సంబంధించిన కార్యాలయం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉం దని, అందులో 300 మంది ఉద్యోగులు పని చేస్తు న్నారని పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని బాధి తులు కోరుతున్నారు.

రేషన్‌ బియ్యం తరలిస్తున్న వాహనం బోల్తా

- ఒకరు మృతి

మిర్యాలగూడ: రేషన్‌ బియ్యాన్ని అక్రమంగా తర లిస్తున్న వాహనం ప్రమాదవశాత్తు బోల్తాపడడంతో ఒకరు మృతిచెందిన సంఘటన దామరచర్ల మం డల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శుక్రవారం తెల్లవారుజామున మిర్యాలగూడ నుంచి గుంటూరు వైపు అశోక్‌ లేలాండ్‌ వాహనంలో రేషన్‌ బియ్యాన్ని తరలిస్తున్నారు. దామరచర్ల మండల కేంద్రంలోని అద్దంకి - నార్కట్‌పల్లి రహదారిపై వాహనం టైరు ఒక్కసారిగా పేలడంతో అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తుల్లో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ బియ్యాన్ని తరలిస్తున్న సదరు వ్యక్తులు కారులో వాహనాన్ని అనుసరిస్తు వస్తుండగా.. గాయపడిన వారిని గుంటూరుకు తీసు కెళ్లారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని సుమారు పది క్వింటాళ్ల రేషన్‌ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సీసీ ఫుటేజీను పరిశీలించారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తి మృతి చెందగా.. అతడిని ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రం పల్నాడు జిల్లా దాచేపల్లి వాసిగా స్థానికులు పోలీసులకు తెలిపారు. పోలీసులు దాచేప ల్లికి వెళ్లి విచారించగా మృతుడు షేక్‌ నాగుల్‌వలీ(35)గా గుర్తించారు. మృతదేహాన్ని కారులో వచ్చిన వ్యక్తులు అతడి కుటుంబసభ్యులకు అప్పగించి అక్కడి నుంచి పరారయ్యారు. పోలీసులు పోస్టుమా ర్టం నిమిత్తం మృతదేహాన్ని మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌చార్జ్‌ ఎస్‌ఐ శేఖర్‌ తెలిపారు.

బాబా వేషధారణలో వచ్చి నగదుతో ఉడాయించాడు

- ఆత్మకూరు(ఎం) మండలం సింగారం పరిధిలోని శేరిబావి గ్రామంలో ఘటన

ఆత్మకూరు(ఎం): బాబా వేషధారణలో వచ్చిన ఓ వ్యక్తి.. ఇంట్లో నగదు కాజేసి ఉడాయించాడు. ఈ సంఘటన ఆత్మకూరు(ఎం) మండలంలోని సిం గారం పరిధిలోని శేరిబావి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సింగారం గ్రామానికి కిలోమీట రు దూరంలో ఉన్న శేరిబావి గ్రామంలో సుమారు ఏడు ఇళ్ల వరకు ఉంటాయి. శుక్రవారం ఉదయం గ్రామానికి తెల్లని లుంగీ, బొట్టు.. చేతిలో నెమలి ఈకల కట్టతో బాబా వేషధారణలో ఓ వ్యక్తి భిక్షా టన చేయడం ప్రారంభించాడు. రెండు, మూడు ఇళ్ల భిక్షాటన చేసిన అనంతరం అతడు వారికి మల్లారెడ్డి ఇంటికి వెళ్లాడు. మీ ఇంటికి దోషం ఉం దని, రూ.30వేలు ఇస్తే బాగు చేస్తానని అంటూ మాయమాటలు చెప్పాడు. దీంతో అతడిని మల్లా రెడ్డి, అతడి భార్య మణెమ్మ ఇంట్లోకి ఆహ్వానిం చారు. తమ వద్ద అంత డబ్బులు లేవని అంటుండ గానే బాబా చేతిలో ఉన్న ఈకలు చల్లడంతో వారు మైకంలోకి వెళ్లిపోయారు. వెంటనే అతడు ఇంట్లో ఉన్న డబ్బులు తీసుకురమ్మని అనడంతో వారు వద్దు అమ్మగా వచ్చిన రూ.48వేలు బాబా చేతికి ఇచ్చారు. వెంటనే నకిలీ బాబా రూ.48వేలు తీసు కుని అక్కడి నుంచి పారిపోయాడు. ఐదు నిము షాల అనంతరం తేరుకున్నాక బాబా ఇంట్లో లేక పోవడంతో అటు ఇటు వెతికారు. బైక్‌పై సమీపం లోని రంగాపల్లి గ్రామానికి వెళ్లి వెతికారు. అయినా కనిపించకపోవడంతో బాధితులు స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు ముందు సింగారంలో గ్రామంలో మాజీ సర్పంచ్‌ జామ యాదయ్య చేయి చూశాడని, అక్కడ జనం ఎక్కు వగా ఉండడంతో శేరిబావి గ్రామానికి వచ్చినట్లు తెలిసింది. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ సాల్మన్‌రాజు వెల్లడించారు.

అభివృద్ధి పథంలో పారిశ్రామిక రంగం



మాట్లాడుతున్న టీజీఐఐసీ చైర్‌పర్సన్‌ నిర్మలా జగ్గారెడ్డి

- టీజీఐఐసీ చైర్‌పర్సన్‌ నిర్మలా జగ్గారెడ్డి

చౌటుప్పల్‌ రూరల్‌: రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధి పథంలో పయనిస్తోందని టీజీఐఐసీ (తెలం గాణ ఇండస్ట్రియల్‌ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ కార్పొరేషన్‌ లిమిటెడ్‌) చైర్‌పర్సన్‌ నిర్మలాజగ్గారెడ్డి అన్నారు. చౌటుప్పల్‌ మండలం దండుమల్కాపురంలోని గ్రీన్‌ ఇండస్ట్రియల్‌ పార్క్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్విలో ఫ్లూయిడ్స్‌ పరిశ్రమను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో కన్నా కాంగ్రెస్‌ ప్రభుత్వ హయాం లో రాష్ట్రానికి అధిక పెట్టుబడులు వస్తున్నాయన్నారు. అనంతరం పారిశ్రా మికవేత్తల సమావేశంలో పాల్గొన్నారు. ఎంఎస్‌ఎంఈ పార్క్‌ను సందర్శించారు. ఇండస్ట్రియల్‌ పార్క్‌ను అభివృద్ధి చేసిన తీరును పవర్‌పాయింట్‌ ప్రజెంటేషన్‌ ద్వారా టీఐఎఫ్‌ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి వివరించారు. నిర్మలాజగ్గారెడ్డి మాట్లా డుతూ.. చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుంద న్నారు. దండుమల్కాపురం పారిశ్రామిక ప్రాంతానికి అవసరమైన సదుపాయా లు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టీఫ్‌ రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్‌రెడ్డి, ఇన్‌చార్జ్‌ కార్యదర్శి గోపాల్‌రావు, టీజీఐఐసీ యాదాద్రి జోనల్‌ మేనే జర్‌ సంతోష్‌, ఇండస్ట్రియల్‌ అడ్వైజరు గోవిందరెడ్డి, స్వామిగౌడ్‌, యాదయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి, కళా రమేష్‌, శ్రీనివాస్‌, ఎస్విలో ఫ్లూయిడ్స్‌ ఎండీ రవినాయక్‌ తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

గరిడేపల్లి: మండల పరిధిలోని పొనుగోడు రిజర్వా యర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమై నట్లు ఎస్‌ఐ చలికంటి నరేష్‌ శుక్రవారం తెలిపారు. మృతుడికి 25 నుంచి 30 సంవత్సరాల వయసు ఉంటుందని, కుడి చేతికి కుడి కాలికి రాగి కడియం ఉందని పేర్కొన్నారు. మృతదేహాన్ని గుర్తించిన వారు గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లోగాని, 8712686053 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

పాఠశాలలో చోరీ



ల్యాబ్‌లో ధ్వంసమైన పరికరాలు

పెన్‌పహాడ్‌: మండల పరిధిలోని చీదెళ్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. పాఠశాల ప్రధానోపాధ్యా యుడు శంభులింగం తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాల విధులు ముగించుకొని తాళాలు వేసి వెళ్ల గా శుక్రవారం పాఠశాల తెరిచే సమయానికి వచ్చి చూసేసరికి సైన్స్‌ ల్యాబ్‌ తలుపులు పగలగొట్టి ఉ న్నాయని, సైన్స్‌ పరికరాలు చోరీ గురయ్యాయని తె లిపారు. ఈమేరకు స్థానిక పోలీస్‌ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు పేర్కొన్నారు.

పోలీసులకు పట్టుబడిన పాత నేరస్తుడు

చౌటుప్పల్‌: గతంలో వివిధ ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడిన ఓ పాత నేరస్తుడు శుక్రవారం చౌటుప్పల్‌ పోలీసులకు చిక్కాడు. సీఐ మన్మధకుమార్‌ తెలిపిన వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మం డల కేంద్రంలోని ఎస్సీకాలనీకి చెందిన కారం నరేష్‌ గతంలో వివిధ ప్రాం తాలలో దొంగతనాలకు పాల్పడ్డాడు. అప్పటి నుంచి అతడు పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్నాడు. ఈ క్రమంలో అతడు దొంగత నాలకు పాల్పడేందుకు శుక్రవారం చౌటుప్పల్‌కు చేరుకుని బస్టేషన్‌లో అను మానాస్పదంగా తిరుగుతుండగా స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకుని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని విచారించగా పాత నేరస్తుడిగా తేలింది. అతడిపై చౌటుప్పల్‌లో ఆరు, నారాయణపురంలో ఒకటి, చిట్యాలలో మూడు, సూర్యాపేట రూరల్‌లో ఒకటి, ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రంలో రాగునాథపల్లిలో ఒకటి, చింతగూడెంలో ఒకటి, విజయవాడ సిటీలో ఒకటి, రామయ్యపురంలో ఒకటి చొప్పున కేసు లు నమోదై ఉన్నాయి. దీంతో నిందితుడిని స్థానిక కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ వెల్లడించారు.

బెల్టుషాపుపై పోలీసుల దాడి

చౌటుప్పల్‌ రూరల్‌: మండలంలోని జైకేసారం గ్రామంలో బెల్టు షాపులపై పోలీసులు శుక్రవారం దాడులు చేశారు. ఈమేరకు గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న పందుల సుగుణమ్మపై కేసు నమోదు చేసి, రూ.8వేల విలువైన మద్యాన్ని సీజ్‌ చేసినట్లు సీఐ మన్మధకుమార్‌ తెలిపారు.

పశువులు తరలిస్తున్న వాహనం పట్టివేత

నాగార్జునసాగర్‌: కంటైనర్‌ లారీలో పశువులను కబేళాలకు తరలిస్తుండగా.. నాగార్జునసాగర్‌(విజయపురిటౌన్‌) పోలీసులు పట్టుకుని ఐదుగురిపై కేసు నమోదు చేశారు. సాగర్‌ సీఐ బీసన్న, విజయపురిటౌన్‌ ఎస్‌ఐ సంపత్‌గౌడ్‌ తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి(సాగర్‌) మండలం రంగుండ్ల గ్రామం నుంచి పది దున్నపోతులు, రెండు గేదెలు, 23 ఎద్దులను కంటైనర్‌ లో ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తుండగా హిల్‌కాలనీ చెక్‌పోస్టు వద్ద తనిఖీ చేస్తుండ గా పట్టుబడ్డాయి. పశువులను చందంపేటలోని గోశాలకు తరలించారు. ఈమే రకు రంగుండ్లకు చెందిన రమావత్‌స్వామి, కేశవరెడ్డి మల్లాపురానికి చెందిన లారీ డ్రైవర్‌ పుంతర్తి షబ్బీర్‌, జమీర్‌ కశిం, అనంతపురం జిల్లా కరుపలపల్లి తండా గోరంట్లకు చెందిన కిమావత్‌ రంజిత్‌నాయక్‌, అంగోతు రామచేంద్ర నాయక్‌లపై కేసు నమోదు చేసినట్లు సీఐ, ఎస్‌ఐ తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి మృతి



నజీర్‌ మృతదేహం

మేళ్లచెరువు(మాధుగుపల్లి): చెరువులో పడి వ్యక్తి మృ తిచెందిన సంఘటన మాధు లపల్లి మండలంలోని కుక్కడం గ్రామంలో శుక్ర వారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుక్కడం గ్రామానికి చెందిన మహమ్మద్‌ నజీర్‌(50) తన గేదెను మేపేందుకు గ్రామ శివారు లోని చెరువు వద్దకు తోలుకెళ్లాడు. ఈ క్రమంలో గేదె మేసుకుంటూ చెరువులోకి వెళ్లగా దానిని తీసుకురావ డానికి నజీర్‌ చెరువులోకి దిగాడు. దీంతో ప్రమాదవ శాత్తు ఊపిరి ఆడక నజీర్‌ అందులో మునిగిపో యాడు. స్థానికులు గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. వెంటనే చేరుకున్న కుటుంబసభ్యులు చెరువులోకి దిగి నజీర్‌ను బయ టకు తీయగా అప్పటికే మృతిచెంది ఉన్నాడు. మృతు డికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ ఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్‌ఐ కృష్ణయ్య తెలిపారు.

బైక్‌ అదుపుతప్పి వ్యక్తి దుర్మరణం

మేళ్లచెరువు: బైక్‌ అదుపుతప్పి కిందపడడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వేపల మాదవరం గ్రామానికి చెందిన బత్తుల శ్రీను (50) పనినిమిత్తం కోదాడకు వెళ్లి తిరిగి వస్తుండగా మం డలంలోని కందిబండ గ్రామ సమీపంలోని కాలిన బ్రిడ్జి వద్దకు రాగానే బైక్‌ అదుపు తప్పి బ్రిడ్జి పక్కన ఉన్న రాళ్లపైకి దూసుకెళ్లింది. దీంతో శ్రీను ముఖం, తలకు తీవ్ర గాయాలై రక్తస్రావం అవుతుండగా గమనించి ఆటోలో ఆసుపత్రికి తరలిస్తుండగా మృ తి చెందినట్లు స్థానికులు తెలిపారు.

లారీని ఢీకొట్టిన పశువులు తరలిస్తున్న వాహనం



ప్రమాదానికి గురైన వాహనం

అర్వపల్లి: పశువులను అక్రమంగా తరలిస్తున్న ఐషర్‌ వాహనం లారీని ఢీకొట్టిన ఘటన శుక్రవారం తెల్లవారుజామున జాజిరెడ్డిగూడెం మండలం అర్వ పల్లిలోని నకిరేకల్‌- తానంచర్ల జాతీయ రహ దారిపై చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. ఆంధ్రప్రదేశ్‌ రాష్ట్రంలోని ఏలూరు హనుమాన్‌ జం క్షన్‌ నుంచి 56 పశువులను ఐషర్‌ వాహనంలో శుక్ర వారం తెల్లవారుజామున తరలిస్తుండగా.. అర్వప ల్లిలోని తుంగతుర్తి రోడ్డులో ముందుగా వెళ్తున్న లారీని ఢీకొట్టింది. దీంతో ఐషర్‌ క్యాబిన్‌ దెబ్బతిని లారీలోకి ఇరుక్కుపోయింది. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ బాల కృష్ణ, ఎస్‌ఐ గాయాలు, హోంగార్డులు అక్కడకు వచ్చి స్థానికుల సాయంతో క్యాబిన్‌లో ఇరుక్కుపో యిన డ్రైవర్‌ కెతావత్‌ కళ్యాణ్‌ను బయటకు తీశారు. అతడిని 108 అంబులెన్స్‌లో సూర్యాపేట జనరల్‌ ఆస్పత్రికి తరలించారు. ఐషర్‌ వాహనంలో 40 ఆవుదూడలు, 16 కోడెదూడలు ఉండగా.. పోలీసు లు వాటిని మరో లారీలోకి ఎక్కించి నాగర్‌కర్నూల్‌ జిల్లా వెల్దండ మండలం కర్నాలపల్లి గ్రామంలోని గురునానక్‌ గోశాలకు తీసుకెళ్లారు. ప్రమాదానికి గురైన వాహనాన్ని పోలీస్‌ స్టేషన్‌కు తరలించారు. నిర్లక్ష్యంగా వాహనాన్ని నడపడంతోపాటు, అక్ర మంగా పశువులను రవాణా చేస్తున్న డ్రైవర్‌ కళ్యా ణ్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బాలకృష్ణ చెప్పారు.

రేషన్‌ బియ్యం స్వాధీనం



పోలీసులు పట్టుకున్న రేషన్‌ బియ్యం

వేములపల్లి(మాడ్గులపల్లి): మాడ్గులపల్లి మండల కేంద్రంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన రేషన్‌ బియ్యా న్ని పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ కృష్ణయ్య తెలిపిన వివరాల ప్రకారం.. దామరచర్ల మండ లం కేజేఆర్‌ కాలనీకి చెందిన వడ్డూ మల్లయ్య మాడ్గులపల్లి మండల కేంద్రంలోని రేషన్‌కార్డు దారుల నుంచి బియ్యం కొనుగోలు చేసి గ్రామం లోని ఓ ఇంట్లో నిల్వ ఉంచింది. విషయం తెలుసు కున్న పోలీసులు దాడి చేసి సుమారు 16బస్తాల(8క్వింటాళ్ల) రేషన్‌ బియ్యాన్ని పట్టుకుని, బాల య్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. పట్టు బడిన బియ్యాన్ని సివిల్‌ సప్లయ్‌ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు.

రఘునాథపాలెంలో 10క్వింటాళ్లు..

మఠంపల్లి: మండలంలోని రఘునాథపాలెంలో అక్రమంగా నిల్వచేసిన 10క్వింటాళ్ల రేషన్‌(పీడీఎస్‌) బియ్యాన్ని శుక్రవారం రాత్రి మండల పోలీసులు పట్టుకుని సీజ్‌ చేశారు. ఎస్‌ఐ రామాంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఓ ఇంట్లో అక్రమంగా బియ్యం నిల్వ చేశారనే సమాచారంతో దాడులు చేసి పట్టుకుని సీజ్‌ చేసి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఆటోను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- ఒకరు మృతి

కేతేపల్లి: హైదరాబాద్‌-విజయవాడ జాతీయ రహ దారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మండలంలోని ఉప్పలపహాడ్‌ శివారులో శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆం ధ్రప్రదేశ్‌లోని కంకిపాడు చెందిన షేక్‌ బాషా(34) శుక్రవారం తెల్లవారుజామున తన ఆటోలో విజయ వాడ నుంచి హైదరాబాద్‌కు బయలుదేరాడు. ఈ క్రమంలో మండలంలోని ఉప్పలపహాడ్‌ శివారులోని గల లిటిల్‌ విలేజ్‌ హోటల్‌ సమీపంలోకి చేరుకోగానే వెనక నుంచి వస్తున్న ఏపీఎస్‌ ఆర్టీసీ లగ్జరీ బస్సు ఆటోను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న షేక్‌ బాషా తీవ్రంగా గాయపడి అక్కడిక క్కడే మృతి చెందాడు. ఈ ప్రమాద విషయం తెలుసుకున్న మండల పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నకిరేకల్‌ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్‌ఐ శివతేజ తెలిపారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

సంస్థాన్‌ నారాయణపురం: తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన శుక్రవారం సంస్థాన్‌నారాయణపురం మండలంలోని జనగాం గ్రామంలో జరిగింది. వివ రాల ప్రకారం.. గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొండూరి చంద్రయ్య తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

వేరుశనగ సాగుకు అనువైన సమయమిదే..

నడిగూడెం: వేరుశనగ సాగుకు అనువైన సమయమిదే నని నడిగూడెం మండల వ్యవసాయాధికారి రాయపు దేవ ప్రసాద్‌ తెలిపారు. అధిక దిగుబడులు పొందడానికి పంట సాగులో పాటించాల్సిన మెళకువలు ఆయన మాటల్లోనే..


అనువైన నేలలు : తేలికపాటి, నీరు నిలబడని, మురుగు నీరు నిల్వకుండా గాలి ప్రసరించే ఎర్ర చల్కా, ఇసుకతో కూడిన గరప నేలలు వేరుశనగ సాగుకు అనుకూలం.

రకాల ఎంపిక : ఆయా ప్రాంతాలకు అనుకూలమైన, అందుబాటులో ఉన్న మేలైన రకాలు ఎంపిక చేసు కోవాలి. ప్రస్తుత యాసంగిలో నీటి వసతి కింద కదిరి-6, కదిరి-9, టీఏజీ- 24, ఐసీజీవీ-91114, ధరణి, రకాలు అనువైనవి.

విత్తన మోతాదు : గింజ బరువు, విత్తే సమయాన్ని బట్టి విత్తన మోతాదు మారుతుంది. ఎకరాలో 60-80 కిలోల విత్తనం ఒక ఎకరానికి సరిపోతుంది.

విత్తన శుద్ధి : విత్తే ముందు విత్తనశుద్ధి చేయాలి. కిలో విత్తనానికి 1 గ్రాము టెబ్యుకొనాజోల్‌ చొప్పున కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి. వేరు పురుగు సమస్య ఉన్న నేల ల్లో విత్తేటప్పుడు కిలో విత్తనానికి 6.5 క్లోరిపైరిఫాస్‌, కాం డం కుళ్లు, వేరుకుళ్లు ఆశించే ప్రాంతాల్లో 1 మి.లీ. ఇమిడా క్లోప్రిడ్‌ 600 ఎఫ్‌ఎస్‌ను 7 మి.లీ. నీటిలో కలిపి ఒక కిలో విత్తనానికి పట్టించాలి. కొత్తగా వేరుశనగ సాగు చేసే ప్రాంతాల్లో 200 గ్రాముల రైజోబియం కల్చర్‌ను ఒక ఎక రానికి సరిపడా విత్తనానికి పట్టిం చాలి.





విత్తే దూరం : గుత్తి రకాలైతే మొక్కల మధ్య 22.5 సెం.మీ. వరుస మధ్య 10 సెం.మీ దూరం, పెద్ద గుత్తి రకాలైతే వరుసల మధ్య 30 సెం.మీ., మొక్కల మధ్య 10 సెం.మీ దూరం ఉండేలా విత్తుకోవాలి.

ఎరువుల యాజమాన్యం : భూసార పరీక్షను అనుసరిం చి ఎరువుల మోతాదు నిర్ణయించుకోవాలి. ఆఖరి దుక్కి లో 3-4 టన్నులు బాగా చివికిన పశువుల ఎరువు ఒక ఎకరానికి వేయాలి. 100 కిలోల సూపర్‌ ఫాస్పేట్‌, 33 కిలోల మ్యూరేట్‌ ఆఫ్‌ పొటాష్‌, 18 కిలోల నత్రజని విత్తే సమయంలో వేసుకోవాలి. తర్వాత పైపాటుగా 9 కిలోల నత్రజని పంట 30 రోజుల దశలో వేయాలి. అలాగే 200 కిలోల జిప్సంను పంట పూత దశలో (35-40) రోజులప్పుడు ఒక ఎకరానికి వేసుకోవాలి.

నీటి యాజమాన్యం కీలకం : రబీ వేరుశనగ సాగుకు నీటి తడుల అవసరం ఎక్కువగా ఉం టుంది. ముఖ్యంగా ఊడలు దిగే దశ నుంచి కాయ అభివృద్ధి చెందే దశ వరకు నీటి ఎద్దడి, బెట్ట పరిస్థితులు లేకుండా జాగ్రత్తలు తీసు కోవాలి. తేలికపాటి నేలల్లో 6-8 తడులు అవ సరం. విత్తే సమయంలో, మొలిచిన 20-25 రోజులకు, ఆ తర్వాత 7-10 రోజుల వ్యవధిలో 5-6 తడులు ఇవ్వాలి.

అనంతరం అంతర కృషి చేయాలి. పైరుపై జింక్‌ లోపం, ఐరన్‌ సూక్ష్మధాతు లోపాలు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి పంట దిగుబడి తగ్గే వీలుంది. ఒక వేళ పైరుపై జింక్‌ లోపం ఉంటే 400 గ్రాముల జింకు సల్ఫేట్‌ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఐనుపధాతు లోపం ఉన్నట్లయితే ఒక కిలో అన్నభేది, 200 గ్రాముల సిట్రిక్‌ ఆమ్లాలను 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

కలుపు యాజమాన్యం : విత్తనాలు విత్తిన 1 లేదా 2 రోజుల్లో కలుపు రాకుండా నివారించడానికి ఒక ఎక రానికి ఒక లీటరు పెండిమిథాలిన్‌ 100 లీటర్ల నీటి లో కలిపి పిచికారీ చేయాలి. పంట 20-24 రోజుల దశలో మళ్లీ కలుపు వచ్చినట్లయితే ఇమాజిథాఫిర్‌ క్విజాలోఫాస్‌ పి ఇథైల్‌ మందును 400 మి.లీ. 200 లీటర్లలో కలిపి పిచికారీ చేయాలి. ఒక వేళ వెడ ల్పాకు, గడ్డి కలుపు ఉంటే కలుపు 2-3 ఆకుల దశ లో ఇమజితాపిర్‌ 10 శాతం మందును 300 మి.లీ. లేదా ఇమజామాక్స్‌ 35 శాతం 40 గ్రాములు చొప్పున ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.